ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 24.12.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను LVM3-M6 రాకెట్ ద్వారా ఇస్రో ఈరోజు విజయవంతంగా కక్ష్యలోకి ప్రయోగించింది.

2. ఎల్వీఎం3-ఎం6 మిషన్ విజయవంతంగా ప్రయోగించినందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి అభినందనలు తెలిపారు.

3. వికసిత్ భారత్ G RAM G పథకం కింద కేంద్రం అందించే నిధుల్ని 86 వేల కోట్ల రూపాయల నుంచి దాదాపు 95 వేల కోట్ల రూపాయలకు పెంచినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

4. మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం, ఆదర్శాలను గౌరవిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జాతీయ ప్రేరణా స్థలాన్ని ప్రారంభించనున్నారు.

---------------------------

**REV DAY ISRO-BLUEBIRD BLOCK-2**

అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను LVM3-M6 ద్వారా ఇస్రో ఈరోజు విజయవంతంగా కక్ష్యలోకి ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఈ ఉదయం 8 గంటల 55 నిమిషాలకు ఈ ప్రయోగం జరిగింది. దాదాపు 15 నిమిషాల ప్రయాణం తర్వాత, అంతరిక్ష నౌక బ్లూబర్డ్ బ్లాక్-2 వాహనం నుండి

వేరుపడి విజయవంతంగా కక్ష్యలోకి చేరింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి నారాయణన్ మాట్లాడుతూ..

**S/B - NARAYANAN**

**NSD**

---------------------------

## PM-ISRO LAUNCH

ఎల్వీఎం3-ఎం6 మిషన్ విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఈ మిషన్ అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని భూ నిమ్న కక్ష్య (LEO)లోకి చేర్చింది. భారత గడ్డపై నుండి ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహమైన అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 అంతరిక్ష నౌకను దాని నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన ఎల్వీఎం3-ఎం6 ప్రయోగం, భారత అంతరిక్ష ప్రస్థానంలో ఒక గర్వించదగిన మైలురాయి అని అన్నారు. ఇది దేశ అంతరిక్ష రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఇది దేశ భారీ-ఉపగ్రహ ప్రయోగ సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని, అలాగే ప్రపంచ వాణిజ్య ప్రయోగాల మార్కెట్‌లో భారత్ కు పెరుగుతున్న పాత్రను సుస్థిరం చేస్తుందని ఆయన అన్నారు. అంతరిక్ష రంగంలో దేశం ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్న తరుణంలో, ఈ విజయం ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నాలకు కూడా నిదర్శనమని ప్రధానమంత్రి చెప్పారు. భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

---------------------------

## VP-ISRO LAUNCH

అమెరికా అంతరిక్ష నౌక బ్లూబర్డ్ బ్లాక్-2ను మోసుకెళ్లే LVM3-M6ను విజయవంతంగా ప్రయోగించినందుకు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఇస్రో బృందానికి శుభాకాంక్షలు

తెలిపారు. భారత భూతలం నుండి ఇప్పటివరకు జరగని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యలోకి ప్రయోగించడాన్ని రాధాకృష్ణన్ ప్రశంసించారు. ఈ విజయం ఆత్మనిర్భర్ భారత్ వైపు గర్వించదగ్గ ముందడుగు అని ఉపరాష్ట్రపతి అన్నారు.

**NSD**

---------------------------

**JITENDRA SINGH-ISRO LAUNCH**

బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే LVM3-M6ను విజయవంతంగా ప్రయోగించినందుకు ఇస్రో బృందాన్ని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఒకదాని తర్వాత ఒకటిగా విజయాలు సాధిస్తూనే ఉందని, అంతరిక్ష సాంకేతికతలో పెరుగుతున్న సాంకేతిక అభ్యున్నతికి ఇది ఒక ఉదాహరణ అని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**PREZ-DHANU YATRA**

ఈరోజు బార్గఢ్ ధనుయాత్ర సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు, ముఖ్యంగా ఒడిశా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇది బహిరంగ రంగస్థల సంప్రదాయం కావడంతో, ఈ పండుగ దేశ విదేశాలలోనూ ప్రత్యేక గుర్తింపును పొందిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ యాత్ర విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ, పౌరాణిక గాథల ప్రదర్శనలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సాంస్కృతినీ పెంపొందిస్తాయని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఒడిశా ప్రజలు ఈ పండుగను 11 రోజుల పాటు జరుపుకుంటారు. ప్రపంచంలోనే అతిపెద్ద బహిరంగ రంగస్థలంగా గుర్తింపు పొందిన ఈ పండుగ.... పురాణాలను సాంప్రదాయాలను ప్రదర్శిస్తుంది.

**NSD**

----------------------------

## AMIT SHAH VISIT-PANCHKULA VISIT

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు హర్యానాలోని పంచ్ కులాలో పర్యటిస్తారు. అక్కడ ఆయన సహకార రంగంపై జరిగే సదస్సు, హర్యానా పోలీసుల పాసింగ్-అవుట్ పరేడ్‌తో సహా పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కూడా ఆవిష్కరిస్తారు. వీర్ బాల్ దివస్ సందర్భంగా హర్యానా ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో కూడా అమిత్ షా పాల్గొంటారు.

**NSD**

----------------------------

## SHIVRAJ-G RAM G

వికసిత్ భారత్ G RAM G పథకం కింద కేంద్రం అందించే నిధుల్ని 86 వేల కోట్ల రూపాయల నుంచి దాదాపు 95 వేల కోట్ల రూపాయలకు పెంచినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఇది గ్రామీణ ఉపాధికి ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతును ప్రతిబింబిస్తుందని అన్నారు. వికసిత్ భారత్ - రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) చట్టం 2025కు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని, తద్వారా చట్టబద్ధమైన వేతన ఉపాధి హామీని 125 రోజులకు పెంచినట్లు పేర్కొన్నారు. రాష్ట్రాలను కేవలం ఈ పథకాన్ని అమలు చేసే ఏజెన్సీలుగా కాకుండా, అభివృద్ధిలో భాగస్వాములుగా పరిగణిస్తున్నట్లు తెలిపారు.

**NSD**

----------------------------

## PM-PRERNA STHAL

మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం, ఆదర్శాలను గౌరవిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జాతీయ ప్రేరణా స్థలాన్ని ప్రారంభించనున్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా నరేంద్ర మోదీ

లక్నోను సందర్శించనున్నారు.

సుమారు 230 కోట్ల రూపాయల వ్యయంతో, 65 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సముదాయం, నాయకత్వ విలువలు, జాతీయ సేవ, సాంస్కృతిక చైతన్యం ప్రజలకు స్ఫూర్తిని ఇస్తుందని, శాశ్వత జాతీయ ఆస్తిగా రూపొందించబడిందని అధికార వర్గాలు తెలియజేశాయి. ఈ సముదాయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయిల 65 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాలను స్థాపించారు. సుమారు 98 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, కమలం ఆకారంలో రూపొందించిన అత్యాధునిక మ్యూజియం కూడా ఇక్కడ ఉంది.

**NSD**

---------------------------

**JITENDRA-PENSION ADALAT**

న్యూఢిల్లీలోని భారత పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్టిట్యూట్ లో ఈరోజు జరిగే 15వ పెన్షన్ అదాలత్‌కు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా 24 విభాగాలు, మంత్రిత్వ శాఖలకు సంబంధించిన 1 వెయ్యి 87 దీర్ఘకాల పెన్షన్ ఫిర్యాదులను అదాలత్‌లో స్వీకరిస్తారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించడం, పెన్షనర్ల న్యాయమైన చెల్లింపును సులభతరం చేయడం ఈ అదాలత్ ఉద్దేశమని మంత్రిత్వ శాఖ తెలిపింది. కుటుంబ పెన్షన్ అందించడంలో జాప్యం, పెన్షన్లు సరిగ్గా ప్రాసెస్ చేయని కారణంగా భారీ బకాయిలు ఉన్న కేసులను ఇక్కడ పరిష్కరిస్తారు.

**NSD**

---------------------------

**CIVIL AVIATION – INDIA**

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మండలికి భారత్ తిరిగి ఎన్నికైందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

నాయకత్వంలో భారత విమానయానానికి గణనీయమైన ప్రపంచ గుర్తింపు లభించిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ICAO చేపట్టిన "No Country Left Behind" కార్యక్రమానికి భారత్ మద్దతు ఇవ్వడంపై నిన్న సమీక్ష చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు తోడ్పడడంలో, ICAO ప్రమాణాలు, సిఫార్సు చేసిన పద్ధతుల సమన్వయాన్ని ప్రోత్సహించడంలో భారత్ కీలక భాగస్వామిగా ఉద్భవించిందని రామ్ మోహన్ నాయుడు అన్నారు.

**NSD**

---------------------------

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్‌లతో సహా ఈశాన్య భారతంలో కూడా దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, జార్ఖండ్, మధ్యప్రదేశ్‌లలో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

---------------------------

**SWATI DP-I 24.12.2025**

**REV DAY ISRO-BLUEBIRD BLOCK-2**

The Indian Space Research Organisation (ISRO) today successfully launched a next-generation US communication satellite BlueBird Block-2 onboard its heaviest vehicle LVM3-M6 from Sriharikota in Andhra Pradesh. The launch took place from the Satish Dhawan Space Station at 8:55 AM Indian Standard Time. TAfter a flight journey of about 15 minutes, the

spacecraft Bluebird Block-2 got separated from the vehicle and it was successfully placed into its intended orbit.

Speaking in the occasion, ISRO Chairman V Narayanan has hailed the successful launch of the BlueBird Block-2 communication satellite of US-based AST SpaceMobile, calling it the heaviest satellite ever lifted from Indian soil using an Indian launcher. Mr Narayanan highlighted that the satellite was injected into its intended orbit with precision, marking a significant achievement for ISRO.

The Bluebird Block-2 mission is part of a global LEO (Low Earth Orbit) constellation to provide direct-to-mobile connectivity through satellite. This constellation would enable 4G and 5G voice and video calls, texts, streaming and data for everyone, everywhere at all times.

The mission was undertaken as part of the commercial agreement signed between NewSpace India Ltd (NSIL) and US-based AST SpaceMobile (AST and Science, LLC). NewSpace India Ltd is the commercial arm of ISRO.

The LVM3-M6 is the sixth operational flight of LVM3 and third dedicated commercial mission to launch the Bluebird Block-2 spacecraft. The LVM3 has a spectacular pedigree of completing eight consecutive successful launches including the ambitious Chandrayaan-2, Chandrayaan-3 missions.

**PTI/ANI/1038**

**SWATI DP-I 24.12.2025**

**PM-ISRO LAUNCH**

Prime Minister Narendra Modi today congratulated the Indian Space Research Organisation (ISRO) on the successful launch of the LVM3-M6 mission, which carried the United States' next-generation BlueBird Block-2 communication satellite into Low Earth Orbit (LEO). In a series of social media post, the Prime Minister said, the successful LVM3-M6 launch, placing the heaviest satellite ever launched from Indian soil, the spacecraft of USA, BlueBird Block-2, into its intended orbit, marks a proud milestone in India's space journey. Mr Modi called it a significant stride in India's space sector. He said, it strengthens India's heavy-lift launch capability and reinforces India's growing role in the global commercial launch market. The

Prime Minister further emphasized that the achievement is also reflective of India's efforts towards an Aatmanirbhar Bharat as the nation continues to soar higher in the world of space. He extended wishes to hardworking space scientists and engineers of the nation.

In another social media post, Prime Minister Modi said, powered by India's youth, country's space programme is getting more advanced and impactful. He said, with LVM3 demonstrating reliable heavy-lift performance, ISRO is strengthening the foundations for future missions such as Gaganyaan, expanding commercial launch services and deepening global partnerships. He added that this increased capability and boost to self-reliance are wonderful for the coming generations.

**PRIYA/1014 HRS**

**SWATI DP-I 24.12.2025**

**VP-ISRO LAUNCH**

Vice President C P Radhakrishnan today extended his greetings to Team ISRO on the successful launch of LVM3-M6, carrying the US spacecraft BlueBird Block-2. In a social media post, Mr Radhakrishnan lauded the launch of heaviest satellite ever from Indian soil into Low Earth Orbit. He highlighted the country's leadership in space technology, strengthening heavy-lift capability, and reinforcing the expanding role in the global commercial launch market. The Vice President added that this achievement is a proud stride towards Aatmanirbhar Bharat, with India continuing to soar higher in space.

**<><>DRISHTI/ISHANI/1048 HRS**

**SWATI DP-I 24.12.2025**

**JITENDRA SINGH-ISRO LAUNCH**

Science and Technology Minister Dr Jitendra Singh congratulated ISRO team for the successful launch of LVM3-M6 carrying BlueBird Block-2 satellite. In a social media post, Dr Singh said, under the leadership of Prime Minister Narendra Modi the country continues to achieve one success after another, reiterating its growing prowess in Space technology.

**PRIYA/1040 HRS**

**SHUKLA MP-I 24.12.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast dense to very dense fog at isolated places over Delhi, Haryana, Chandigarh, Punjab and Uttar Pradesh today. The Met Department also predicted dense fog conditions over Northeast India including Odisha, Sub Himalayan West Bengal, and Uttarakhand. Similar conditions are expected to prevail over Himachal Pradesh, Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Jharkhand, and Madhya Pradesh. The IMD also forecast cold day conditions in Bihar. It added

Meanwhile, the air quality in Delhi-NCR has been registered in the very poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 355 as of 7 this morning .

**<><>BHANU/0712**

**SWATI DP-I 24.12.2025**

**PREZ-DHANU YATRA**

President Droupadi Murmu today extended greetings to the countrymen, especially the residents of Odisha, on the sacred occasion of the Dhanu Yatra of Bargarh. In a social media post, the President said, this festival holds a unique identity both in India and abroad due to the unparalleled tradition of the grand open-air theater. Wishing for the successful organization of the procession, the President expressed hope that the vivid performances based on mythological tales will foster spiritual consciousness and cultural pride in society.

World-famous Dhanu Jatra, marks the start of an 11-day cultural spectacle at Bargarh in Odisha. Recognised as the largest open-air theatre in the world, the festival brings mythology, tradition and performance together in a unique celebration.

**<><>DRISHTI/DIPENDRA/1052**

**SWATI DP-I 24.12.2025**

**SHIVRAJ-G RAM G**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said that the Centre’s contribution under the Viksit Bharat: GRAM G scheme has been raised from 86 thousand crore rupees to nearly 95 thousand crore rupees. He said this highlights the government’s sustained and enhanced support for rural employment. In an article in an English daily, Mr Chouhan said, the President has assented to the Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) Act, 2025, enhancing the statutory wage employment guarantee to 125 days. He said, under the scheme, states are treated not as mere implementing agencies but as partners in development, empowered to notify and operationalise their own schemes within the statutory framework.

The Minister highlighted that under MGNREGA, the UPA government had spent only two lakh 13 thousand crore rupees, while the Narendra Modi government spent over eight lakh 53 thousand crore rupees. Mr Chouhan said, the budgetary allocations have also been increased from 33 thousand crore rupees in 2013-14 to 86 thousand crore rupees in 2024-25. He noted that the women's participation rose from 48 per cent to around 57 per cent. The Minister said the Comptroller and Auditor General's report -2013 revealed the true state of MGNREGA under the UPA government, which highlighted widespread corruption and mismanagement. He said the report pointed to more than 4.33 lakh fake job cards, losses of thousands of crores due to unaccounted withdrawals and irregular works, delayed or denied wages across 23 States. <><><>

Union Home Minister Amit Shah will visit Panchkula today to take part in a series of official programmes covering a conference on the cooperative sector and Haryana Police passing-out parade. He will also unveil the statue of former Prime Minister Atal Bihari Vajpayee. The visit will conclude with Mr Shah's participation in the Haryana government's state-level programme to mark Veer Bal Diwas.

**<><><>**

Civil Aviation Minister Rammohan Naidu has informed that in the last one week, he held meetings with teams from new airlines aspiring to take wings in Indian skies. These airlines include Shankh Air, Al Hind Air and FlyExpress. In a social media post, the Minister further informed that these airlines have already received NOC from the Ministry. Mr Naidu added that

the Ministry is encouraging more airlines in Indian Aviation which is amongst the fastest growing aviation markets in the world under the policies of Prime Minister Narendra Modi.

**<><><>**

**SWATI** **DP-I** **24.12.2025**

**PM-PRERNA STHAL**

Prime Minister Narendra Modi will inaugurate Rashtra Prerna Sthal at Lucknow in Uttar Pradesh tomorrow to honour the life and ideals of former Prime Minister Bharat Ratna Atal Bihari Vajpayee. Mr Modi will visit Lucknow on the occasion of 101st birth anniversary of Atal Bihari Vajpayee.

Rashtra Prerna Sthal has been developed as a landmark national memorial and inspirational complex of enduring national significance. Constructed at an approximate cost of 230 crore rupees and spread across an expansive area of 65 acres, the complex is envisioned as a permanent national asset dedicated to fostering leadership values, national service, cultural consciousness, and public inspiration. The complex features 65-feet-high bronze statues of Dr. Syama Prasad Mookerjee, Pandit Deendayal Upadhyaya, and Atal Bihari Vajpayee, symbolising their seminal contributions to India's political thought, nation-building, and public life. It also houses a state-of-the-art museum designed in the form of a lotus-shaped structure, spread over approximately 98 thousand square feet. The museum showcases India's national journey and the contributions of these visionary leaders through advanced digital and immersive technologies, offering visitors an engaging and educational experience. The inauguration of Rashtra Prerna Sthal marks an important step in preserving and promoting the ideals of selfless leadership and good governance. <><><>

**DIPENDRA/1141**